

7

మహనీయుల ఆశయ సాధనకు

## ఐకమత్యంతో కృషి చేద్దాం...


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు : 10


## కడెం ప్రాజెక్టుకు కొన సాగుతున్న భారీగా వరద తాకిడి

**కడెం,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగ గత 5 రోజులుగా కు రుస్తున్న భారీ వర్షాల వల్ల కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొన సాగుతుంది. దీంతో సోమవారం ప్రాజెక్టు అధికారులు అప్ర మత్తమై ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులు తున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 38793క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 34193 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 694.975 అడుగులు 3.505 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది.

## భారీ వర్షాలు....ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వ ర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూ చించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చుట్టూ చెత్త, నిల్వ నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న...మిగతా 2లో

## ఆదిలాబాద్‌లో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 18,(ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘణంగా జరుపు కున్నారు. ఈ జయంతి ని పురస్కరించుకొని సోమవా రం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న సర్ధార్ పాప న్న గౌడ్ విగ్రహానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వివి ధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



9

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి, నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,

## వాంకిడి దుకాణాలలో చేరిన వరద నీరు

### ప్రధాన రహదారులన్ని జలమయం

**వాంకిడి,ఆగస్టు 18( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలో తెల్లవారుజాము నుంచి మండల కేంద్రంలో కుండ పోత వర్షం కురుస్తుంది, దీంతో ప్రధాన రహదారులని జలమయం అయ్యాయి, ఒకేసారి కుండ పోత వర్షం కారణంగా వ్యాపార సముదాలలో నీరు చేయడంతో వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బంది గురయ్యారు, కాలువలు, వాగులు, ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి, సరేనా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కూరగాయల మార్కెట్, బస్టాండ్ ప్రాంతాలు నీట మునిగాయి, పలు వాడలలో చెత్త నీరు పెరుగుపోవడంతో వరద నీరు రోడ్లపైకి చేరి ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వరద నీరు ప్రధాన రహదారులపై చేరడంతో వెంటనే స్పందించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ జావీద్, ఎస్సై ప్రశాంత్, కార్యదర్శి శివకుమార్ లు డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను జెసిపి ద్వారా తొలగించి, వరద నీటిని డ్రైనేజీలకు వెళ్లేటట్టు చర్యలు చేపట్టారు... దీనికి శాశ్వత పరిష్కారం కొరకు హైవే వారిపై ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు...





# కన్నాల ఎర్రగుంట చెరువును యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి

## రైతు ,కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల%శీ% కన్నాల గ్రామ ఎర్రగుంట చెరువును యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రైతు ,కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ ను కోరుతూ సోమవారం "ప్రజా వాణి " లో వినతి పత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెరువుకు గండి కొట్టిన రియల్ ఎస్టేట్ యజమాన్యం పై మంచిర్యాల జిల్లా పాలన అధికారికి వినతి పత్రం ఇచ్చామన్నారు . బెల్లంపల్లి మండలం, కన్నల, గ్రామపంచాయతీ, పరిధి లో దాదాపు 6, దశాబ్దాలకు పూర్వం నుంఛి ఎర్ర చెరువు ఉందని, ఈ చెరువు కింద దాదాపు 50 నుంచి 60, ఎకరాలకు పైగా పొలాలు ఉండేటివి, మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారని, మేతకు వెళ్లిన పశువులు, మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేదన్నారు. అంతే కాకుండా ఈ చెరువు కట్ట వెంట 20 నుంచి 30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవని, ఈ చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారన్నారు .ఈ చెరువును ఎస్టేట్ యజమాన్యం 2020,ఎ 2021 కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జేసిబిలు పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా, చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారని, మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు, రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదన్నారు . ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవని, పైగా మాజీ ఎమ్మెల్యే ఏకంగా డిఎంఎఫ్టీ. నిధులతో ఈ వెంచర్ కు రోడ్డు కూడా వేయించారని, ఈ వెంచర్ లో ఆయనకు ఇల్లు కూడా ఉందన్నారు . గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం లేదన్నారు. కావున ఎర్ర చెరువు మత్తడి ధ్వంసం, కట్ట ద్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసంనికి, చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక తరపున సంబంధిత అధికారులను కోరుతున్నామని, లేకుతే చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు .ఈ కార్యక్రమంలో టి . మణి రామ్ సింగ్ (తెలుగుదేశం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు) ఎ. డి . చాంద్ పాషా (సిపిఐ(ఎం ఎల్ ) ,ఎన్ డి రాష్ట్ర నాయకులు ( గోగర్ల శంకర్ శంకర్) ఎ ఐకేకేఎస్ రాష్ట్ర కార్యదర్శి. అంబాల మహేందర్ రాష్ట్ర నాయకులు (ఎస్జికేఎస్ ) గోడిసెల లక్ష్మి, దుగుట రాజకుమార్ ఎఐకేకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, చొప్పదండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. వినతి పత్రం స్వీకరించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశిస్తామని పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# కాళీ వాటర్ బాటిళ్లను ఇలా కూడ వాడొచ్చు తెలుసా...!

**ఆసిఫాబాద్,(ప్రజాజ్యోతి) ఆగస్టు18**

పనితెలిసినోడికి చెప్పక్కర్లేదు ఐడియాలు ఉన్నోడికి ఉచిత సలహాలు ఇయ్యన్నక్కరా లేదు. సమయం సందర్భం వస్తే పనికిరాని వస్తువులు అయిన ఇదిగో ఇలా పనికొస్తాయి. కాళీ వాటర్ బాటిళ్లను అందరూ పడేస్తారు.అయితే వాంకిడి మండలంలోని ఓ టీ షాప్ యజమాని తనకొచ్చిన విచిత్రమైన ఐడియాలాజీతో పలువురు పడేసిన వాటర్ బాటిళ్లను ఆయన జమచేసి వాటిల్లో నిండుగా నీటిని నింపి టీ షాప్ కు అనుకుని వేసిన పందిరికి..వానొస్తే ఉరవకుండా పందిరిలో ఎచ్చుతగ్గుకు ఉన్నాకాడ వాడేసిన వాటర్ బాటిళ్లను ఈవిధంగా అమర్చిన తన ఐడియాలాజిని చూసి టీ షాప్ కి వచ్చిపోయే జనం నివ్వెర బోతున్నారు. కాలిగా ఉన్న వాటర్ బాటిళ్లను ఈవిధంగా కూడా విసిరేయకుండా,పడేయకుండా వాడేస్తున్నారా,వాడొచ్చా.. అంటూ పలువురు ఆశ్చర్యపోతున్నారు. మెచ్చుకుంటున్నారు. అందరూ వాడేసిన వాటర్ బాటిళ్లను తగిలేయడం, ఎక్కడో విసిరేయడం లాంటివి చేస్తే వాటిని ఎక్కడో పారవేయడం మానేసి విసిరేయడం వదిలేసి ఇలా ఉపయోగించుకోవచ్చు అనేది ఈ చిత్రాన్ని చూస్తే అనిపిస్తుందని పలువురు స్థానికంగా చూసిన జనాలు అభిప్రాయపడుతున్నారు.మరి మీరు ఇకపై ఎప్పటిలాగే వాటర్ బాటిళ్లను తాగి వదిలేయకుండా మీకు ఉపయోగం పడేలా చూసుకోండి మరి.ఏదైనా మనసు ఉంటే మార్గం ఉంటుంది అంటారు. ఐడియా ఉంటే పనికిమాలింది అయిన పనికొస్తుందని ఇలా నిరూపించవచ్చు.



# రైతులు పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి

## కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ

**కాగజ్ నగర్ టౌన్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి ):**

సోమవారం రోజున కాగజ్ నగర్ మండలంలోని వల్ల కొండ, నజురుల్ నగర్,సీతానగర్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో పంటచేన్లు మరియు వరి పొలాలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పలు సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ప్రతి చేనులో నిలువ ఉన్న నీటిని బయటకు పంపాలి. వేరు కుళ్ళు తెగులు రాకుండా కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాముల మందును లీటర్ నీటికి కలిపి మొక్కల మొదల చుట్టూ పోయాలి. మల్టీకే 13 0 45 నీటిలో కరిగే ఫెర్టిలైజర్ 10 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలని తెలిపారు. వరి పంట విషయంలో 120 నుండి 125 రోజుల స్వల్పకాలిక రకాలను నేరుగా విత్తు కోవడానికి అనుకూలమని తెలిపారు. నీటి ముంపుకు గురైన పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం రాకుండా మురుగునీటిని బయటకు పంపాలని తెలిపారు నాట్లు వేసిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు కాలిబాటలు తీయాలని ఎలాంటి సందేహాలు కావాలన్నా తమను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నాయి కావున పిడుగు పడే అవకాశాలు ఉంటాయి కాబట్టి అత్యవసరమైతే తప్ప రైతులు పంట పొలాలకు వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలేష్ పాల్గొన్నారు



# భారీ వర్షాలు....ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)



వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి)లోని హుడ్కుల్లి, వెంకట్రా వుపేట్, సమీపంలో ఉన్న వర్ధానది బ్రిడ్జిల ను పరిశీలిస్తున్నతహసిల్దార్ రహీముద్దీ న్,డిఎల్పిఓ, ఉమర్ హుస్సేన్, ఎంపీడీఓ సత్యనారాయణ

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 18,ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న వెంకట్రావుపేట్, హుడ్కుల్లి గ్రామ సమీపం లో ఉన్న లో లెవెల్ వంతే నాలను పరిశీలించిన తాసిల్దార్ రహీముద్దీన్, డి ఎల్పిఓ ఉమార్ హుస్సేన్, ఎంపీడీవో సత్యనారాయ ణ పరిశీలించారు.అనంత రం తాసిల్దార్ రహీముద్దీన్, డిఎల్పిఓ ఉమర్ హుస్సేన్, ఎంపీడీవో సత్యనారాయ ణ సిబ్బందితో కలిసి మాట్లాడుతూ!




రాష్ట్రంలో భారీగా కురుస్తున్న కుండపోతు వర్షాల నేపథ్యంలో పెనుగంగా ప్రాణహితనది విపరీతంగా పెరుగుతుందని మండల హుడ్కిలి గ్రామ సమీపంలో ఉన్న లో లెవెల్ వంతెన పై నుండి వరద నీరు ప్రవహిం చడంతో ఇట్టి సందర్భంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నదుల ప్రవాహక గ్రామల సమీపంలో ఉన్న అంత రాష్ట్ర బ్రిడ్జిలను అనుకొని ఉన్న గ్రామాలు హుడ్కుల్లి వెంకట్రావుపేట్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం తప్ప ఇంట్లో నుంచి బయటికి రాకూడ దని చేపల వేటకు కూడా ఎవరు వెళ్ళవద్దని సూచిం చారు. మా సూచనలను పాటించి జాగ్రత్తగా ఉండా లని అవగాహన కల్పించా రు.మా సిబ్బందిని మోహరించమని అన్నారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



# నిండుకుండల సదర్ మాట్ సందర్శించిన ప్రత్యేక అధికారి జీవరత్నం

ఖానాపూర్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి )



ఖానాపూర్ కడెం మండలాల రైతాంగ జీవనాధారమైన సదర్ మాట్ కెనాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారింది అయితే శ్రీరామ్ సాగర్ పోచపాడు నీటిని గోదారిలో వదిలేందుకు సిద్ధంగా ఉన్న దృశ్య గోదారి కిందిస్థాయి సదర్ మాట్ కెనాల్కు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారి జిల్లా సిపిఓ జీవరత్నం తో పాటు మండల తహసిల్దార్ సుజాత మండల అభివృద్ధి అధికారి రమాకాంత్ ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ సందర్శించారు సోమవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన టీం మేడంపల్లి ప్రాంతంలో గల సదర్ మట్ ను కూడా ప్రత్యేకంగా సందర్శించి ఇక్కడ పరిస్థితులను సమీక్షించారు ఇదివరలో కురిసిన వర్షాలకు నిండని సధర్మాట్ ఈ మూడు రోజుల వర్షానికి నిండిపోవడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తుంది త్వరలో పంటలకు నీరు వదిలేందుకు సిద్ధంగా సదర్మార్ట్ కెనాల్ నిండడంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించామని జీవరత్నం అన్నారు కెనాల్ పొడుగునా ఎలాంటి గండ్లు పడకుండా జాగ్రత్తవహించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను మండల ప్రత్యేక అధికార బృందం కోరుతోంది అధిక వర్షాల వల్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఈ మేరకు పోలీస్ సహకారంతో పలుగ్రామాలు తిరుగమన్నారు ఎప్పటికప్పుడు ప్రజలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు

# జిల్లాలో భారీ వర్షాల వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





లక్ష్మణ చాంద, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం రోజున లక్ష్మణ చాంద మండలం లోని కనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చు ట్టు చెత్త నిల్వ, నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

## కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి ). నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి



నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఒ జీవరత్నం,



డిటిఒ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలి


## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి ).

రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పత్తి, సోయా, వరి, మొక్కజొన్న వంటి పంటలకు ఆగస్టు నెలలో యూరియా అవసరం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రతిరోజూ యూరియా పంపిణీపై రిపోర్ట్ అందజేయాలని, ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా విజిలెన్స్ మానిటరింగ్ కఠినంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని




తెలిపారు. డైవర్షన్ జరగకుండా బార్డర్ చెక్ పోస్టుల వద్ద పోలీస్, నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. రైతులకు ఎరువులు సులభంగా అందేలా షాపులను ఉదయం నుంచే తెరిచి ఉంచుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సిపిఒ జీవరత్నం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ,రేపు ఉమ్మడి జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన.

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18 ,( ప్రజాజ్యోతి ).

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు ,రేపు రెండు రోజుల పాటు నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తారు.నేటి ఉదయం నిర్మల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన అనంతరం మంత్రి ఐడిఓసీ నిర్మల్లో వరదలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అలాగేమధ్యాహ్నం నిర్మల్ నుండి ఆదిలాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనలో పాల్గొంటారు.అదే సాయంత్రం ఆదిలాబాద్లో వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని



సమాచారం.అలాగే బుధవారం మంత్రి ఆసిఫాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనలో పాల్గొని ఆసిఫాబాద్ ఐడీఓసీ వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పర్యటనలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన చేసి, పరిస్థితులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు.

# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

కడెం,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):
జమీన్ దారులు, జగిరిదారుల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు, దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన తొలి రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కడెం మండల గౌడ సంఘం నాయకులన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం కడెం మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మండల గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడారు. మొగలులు, రజాకారుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజనుల రాజ్యాధికారం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బహుజనులందరినీ ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన తొలి బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్



అని కొనియాడారు. బహుజన వాదంతో కూడిన ఆయన ఆశలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,కులస్థులు శేఖర్ గౌడ్,దశి గౌడ్,రాజేశ్వర్ గౌడ్,రవీందర్ గౌడ్,రాజాగౌడ్, మల్లేష్ గౌడ్,రాజేష్ గౌడ్,శ్రీను గౌడ్, టీ శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముకుంద.. మురారి



బోథ్, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డే, రావుల శంకర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు కన్నయ్య గోపిక వేషధారణ లతో అలంకరించుకొని ఆటపాటలతో ఆకట్టుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీకృష్ణుని లీలలు తరతరాలుగా అజరామరం పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆధ్యాత్మికపరంగా ప్రాథమిక స్థాయి నుంచి భగవంతుడిపై భక్తి భావనలను ఇటువంటి కార్యక్రమాలతో పెంపొందుతాయని తెలిపారు. అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలు ఆచరించటం వలన సజీవంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి నిధుల మంజూరి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణ చాంద, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)
మండలంలోని ఆయా గ్రామాల ఆలయాలకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం రోజున ఆయా గ్రామాల నాయకులకు నిధుల మంజూరీ పత్రాలను అందజేశారు. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయానికి 17 లక్షలు, పొట్ట పెల్లి ఎల్లమ్మ ఆలయానికి 24 లక్షలు, చామన్ పెల్లి హనుమాన్ ఆలయానికి 17 లక్షల 14 వేలు, కంజర్ హనుమాన్ ఆలయానికి 14 లక్షల 53 వేల రూపాయలను మంజూరి చేసినట్లు కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. ఆలయాల అభివృద్ధి



కోసం నిధులు మంజూరి చేయించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గాంధ్ల చిన్నయ్య, నాయకులు ఆడ్వాల రమేష్, సరికెల గంగన్న, శ్రీధర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీకాంత్, అశోక్, పోతుగంటి మల్లేష్, పోతుగంటి సాయన్న, పోతు గంటి ఎంగులు, పోతుగంటి మహేష్ పద్మశాలి సంఘ సభ్యులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ మంత్రి జూపల్లిని కలి సిన మాజీ ఎంపీ

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావును సోమవారం మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో ని మంత్రి క్యాంపు కార్యాలయం లో జూపల్లి కృష్ణారావు ను కలి సి పలు ఆదిలాబాద్ జిల్లా స మస్యలు వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సోయం తెలిపారు. సోయం వెంట నాయకులు అక్కేపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



## వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని తహల్దార్ కి వినతి

కుంటాల, ఆగస్టు 18(ప్రజాజ్యోతి):
తానూర్ మండలంలోని బోసి గ్రామంలో తెలంగాణ వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి చట్టరీత్య చర్యలు తీసుకొని



యధావిధిగా అదే స్థానంలో మరో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు. పడకండి దత్తు, సిబ్బిల దత్తు, కాశిరా%శీ% గజేందర్ గడ్డం గజేందర్,ఆలూరు ప్రవీణ్, అరిగెల గజ్జారం, ఆముదారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరెందర్ రాథోడ్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యాధుల బారిన పడకుండా పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్ సూచించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరి శుభ్రతను తప్పకుండా పాటిం చాలని అన్నారు. గ్రామీణ ప్రాం తాలలో ప్రజలకు వైద్యారోగ్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబా టులో ఉండాలని ఆయన ఆదే శించారు. వర్షాకాలంలో డెం గ్యూ, మలేరియా, వైరల్ ఫీవ ర్, నీటిబారిన వ్యాధులు వ్యా ప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు అప్రమత్తం గా ఉంటూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సూచించే పలు సూ చనలను తప్పనిసరిగా పాటిం చాలని అన్నారు.తాగునీరు మ రిగించి చల్లార్చిన లేదా శుద్ధి చే సిన నీరు మాత్రమే తాగాలని, పరిసరాల శుభ్రత పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూడాలని, కూలర్లు, టైర్లు, డబ్బాలు తరచుగా శు భ్రం చేయాలని పేర్కొన్నారు. వ్యక్తిగత జాగ్రత్తలు కూడా పా టించాలని, దోమల కాటు ని వారణకు మస్కిటో నెట్స్, రిపె లెంట్స్ వాడాలని,పూర్తి బట్టలు ధరించాలని, వర్షపు నీటిలో ఆ డ రాదని పేర్కొన్నారు. ఆహా రం శుభ్రమైనది తీసుకోవాలని, బయట పాడైపోయిన ఆహారం తి నరాదని,తాజాగా వండిన వేడి ఆహారం మాత్రమే తీసుకో వాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే జ్వరం, వాం తులు, విరేచనాలు, కళ్లలో ప సుపు, శరీర నొప్పులు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రి, పి హెచ్ సి / సి హెచ్ సి లను సం ప్రదించాలని, స్వయంగా మం దులు వాడరాదని పేర్కొన్నా రు. గర్భిణీలు %డ% పిల్లలు ఎక్కు వ జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో గర్భిణీ లను భర్త్ వేయిటింగ్ రూం ల కు తరలించవచ్చు అని అన్నా రు. అత్యవసర సేవలు 108 అంబులెన్స్ సేవలు వినియో గించుకోవాలని, జిల్లా ఎపిడె మిక్ కంట్రోల్ రూమ్: 949110 3108 సంప్రదించాలని కోరా రు.

## ఉత్తమ డీలర్ కు బిజెపి

### జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ సన్మానం



ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి )
ఖానాపూర్ పట్టణానికి చెందిన పెద్దలు హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ,ధార్మిక కార్యక్రమాలల్లో విరివిగా పాల్గొనే అల్లాడి(బుక) వెంకటేశ్వర్లుకి 15 ఆగస్టు రోజున ఉత్తమ రేషన్ డీలర్ గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది బిజెపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్,సీనియర్ బిజెపి నాయకులు పోల్సాని అనిల్ రావు,జక్కులసత్యయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేని రమేష్,జెట్టి.సురేంధ ర్,నాయకులు కాశవేని శ్రీనివాస్ సందుపట్ల.శ్రావణ్, 11వ వార్డు బూత్ అధ్యక్షులు ఎనగందుల రవి కుమార్ తదితర బిజెపి నాయకులు పాల్గొని సన్మానించారు

## కడెం మండల వాసికి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేష నల్ అవార్డు

కడెం,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):



నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కొత్తపల్లి రాజేశ్వర్, డాక్టర్. బి.ఆర్ అం బేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డ్ ను ఆదివారం అందుకున్నారు. మెక్సికో లోని టోలాస యూని వర్సిటీ వారు గుర్తించి, ఇంటర్నే షనల్ అవార్డును మహారాష్ట్ర లోని సోలాపూర్ లో ప్రధానం చేశారు. చాలాకాలంగా గ్రామీ ణ ప్రాంతాల్లో సామాజిక సే లు అందిస్తున్న కొత్తపెల్లి రాజే శ్వర్ సేవలను గుర్తించి ఈ అ వార్డును అంద జేసినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో టోలాస, మెక్సికో యూని వర్సిటీ ప్రొఫెసర్ కట్ట బొమ్మన, జాన్ మాస్టర్, సోనియా, ఇంట ర్నేషనల్ మలేషియా ఫౌండర్ డాక్టర్ కే ఏ జనార్దన్ కొత్తపల్లి రాజేశ్వర్ కు అవార్డు అందజేసిన వారిలో ఉన్నారు. ఈ కా ర్యక్రమములో తెలంగాణ కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితీ శంకర్, మెట్టుదాసు అంగడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ టి రైల్వే స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**26,470 రూపాయలు నగదు స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేశామని టాస్క్ ఫోర్స్ సీఐ రానా ప్రతాప్ తెలిపారు**



**సిర్పూర్ టౌన్: ఆగస్టు18 ప్రజా జ్యోతి న్యూస్ః**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో పేకాట స్థావరంపై దాడి చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు రైల్వే స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకున్నా మని అన్నారు. ఈ రోజు టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం సిర్పూర్ (టి) రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా కార్డులు ఆడుతున్న ముగ్గురిని పట్టుకొని, వారి వద్ద నుండి రూ.26,470/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. టాస్క్ ఫోర్స్ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం బింగినేని తిరుపతి తండ్రి వేంకయ్య చింతకుంట,బి.రాజు తండ్రి విశ్వనాథ్ సిర్పూర్, ఏ.మహేశ్వర్ తండ్రి గోపాల్ చింతకుంట లను తీసుకు న్నామని అన్నారు. చంకపురి మోహన్,బండా రవి, మొహమ్మద్ గుడ్డు ఎనుములే సునీల్, నవీన్ తమ్మ.తప్పించుకున్నారనిపట్టుబడిన వారిని సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసామని టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు ఈ టాస్క్ లో ఎస్సై రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, పోలీసులు విజయ్, మధు, రమేశ్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరదతో నష్ట పోయిన రైతులు నష్ట పరిహారం చెల్లించాలి

**జిల్లా కలెక్టర్ కు రైతులతో కలిసి వినతి పత్రం అందించిన బీజేపీ నాయకులు**

**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా లక్షట్టిపెట్ మండలం కొమ్ముగూడెం గ్రామం చెరువు గండితో 200 పైగా ఎకరాల పంట నష్టం జరగడంతో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి సూచన మేరకు సోమవారం గ్రామ రైతులతో కలిసి బీజేపీ నాయకులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు . నాట్లు వేసిన పంటలోకి వరద నీరు రావడంతో పంటకు పూర్తిగా నష్టం వాటిల్లింది తాము పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టం జరిగిందని కలెక్టర్ రైతులు వివరించారు. తీవ్రంగా నష్టపోయిన రైతులందరికీ ఎవరికీ 25 వేల రూపాయల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం నుంఛి ఇప్పించాలని కోరారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, జరిగిన నష్టాన్ని అంచనా వేసి జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, బియ్యాల సతీష్ రావు, బొప్పు కిషన్, బొక్కనపల్లి సతీష్, సిరిమల్లె వెంకటేష్, కుర్రే చక్రి, మద్ది సుమన్, రెడ్డిమల్ల అశోక్ రైతులు పాల్గొన్నారు.



# ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

**యూరియాను వ్యవసాయానికి వాడే విధంగా చర్యలు తీసుకో వాలి**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి**

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 18, (ప్రజా జ్యోతి)**

రైతులు వ్యవసాయానికి ఉప యోగించే యూరియాను ఇతర అవసరాలకు వాడుకోకుండా చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చ ర్యలు తీసుకుంటామని తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు."యూరియా , ఇతర ఎరువుల లభ్యత"పై వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వర రావు, ముఖ్య కార్యదర్శి



రామకృష్ణతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అ న్ని జిల్లాల కలెక్టర్లు, సిపి/ ఎస్ పి,డిఏఓ, డి సిఓ, మార్కెటింగ్ ఆఫీసర్, జిఎండిఐసి సంబం ధిత అధికారుల తో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్ట రేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో సోమ వారం వరకు 28,816 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందనీ ఆన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1965 మెట్రి క్ టన్నుల యూరియా, మా ర్ఫెడ్, సొసైటీలు ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉం దని, రైతులు యూరియా అం దుబాటు గురించి ఎలాంటి ఆం దోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.ఇంకొక ముఖ్య గమనిక ఏంటంటే యూరియా ని ఎవరైనా గాని పక్క రాష్ట్రా లకు గాని వ్యవసాయనికి కా కుండా ఇతర అవసరాలకు గా ని వినియోగించినట్లుదృష్టికి వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. తమ యొక్క పట్టా పాస్ బుక్ అను గుణంగా మాత్రమే యూరియాని కొనుగోలు చే యాలని, యూరియా ని ఒకే సారి కాకుండా, ధఫ దఫాలుగా వాడాల్సి ఉంటుంది కనుక, ఈ దఫాకు అవసరమైన యూరి యా మాత్రమే కొనుగోలు చే యవలసిందిగా కోరారు. తర్వా త దపాలకు అవసరమైన యూరియాను రైతులకు అం దుబాటులో ఉంచడం జరుగు తుందనీ, జిల్లాలో ఎలాంటి యూరియా కొరత లేదు కనుక రైతులు తమ సమీపంలో గల ప్రాథమిక సహకార సంఘానికి గాని, తమ మండలంలోని ప్రై వేట్ ఎరువుల దుకాణం వద్ద గాని యూరియాని తీసుకొని అవసరం మేరకి వాడాలని వి జ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ రోజు వరకూ యూరియా ముగింపు నిల్వలు ప్రైవేట్ దుకాణాలలో 241.775 మెట్రిక్ టన్నులు ఉండగా పిఏసిఎస్ లలో 120. 376 మెట్రిక్ టన్నులుఉంచడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా లో అధిక వర్షాలు కురిసిన నేప థ్యంలో పంట ఎదుగుదల కొర కై నానో యూరియాను వాడా లని జిల్లా రైతాంగానికి సూచ నలు చేశారు.అంతకుముందు వ్యవసాయ అవ సరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎ రువులను పక్క దారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణా రావు స్పష్టం చేశారు. సోమ వారం రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్య దర్శి రఘునందన్, సంచాలకు లు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడి యోకాన్ఫరెన్సు నిర్వహించా రు. ఆయా జిల్లాలలో అందు బాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ, ఇతర శాఖల అ ధికారులతో టాస్క్ ఫోర్స్ బృం దాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎ రువులు దుర్వినియోగం కా కుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి సూచించా రు.




ముందస్తుగానే రుతుపవ నాలు ప్రవేశించి సమృద్ధిగా వ ర్షాలు కురుస్తుండడం వల్ల అ న్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలం లో సాగు చేస్తున్నారని అన్నా రు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే స మయానికి ఇప్పటికే లక్ష మెట్రి క్ టన్నుల యూరియానిల్వల ను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అ యితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవ సరా లకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లే దని, కనీసం 3 లక్షల మెట్రిక్ ట న్నుల ఎరువులు ఇంకనూ రా వాల్సి ఉందని మంత్రి వివరిం చారు. దీనిని దృష్టిలో పెట్టుకు ని అందుబాటులో ఉన్న ఎరు వులను, ప్రత్యేకించి యూరి యా నిల్వలను సజావుగా పం పిణీ జరిగేలా ప్రణాళికాబద్ధం గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ల కు హితవు పలికారు. యూరి యా కోసం రైతులు ఇబ్బందు లు పడకుండా చూడాలన్నా రు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను ని రంతరం పరిశీలన చేస్తూ, అవ సరం ఉన్న ప్రాంతాలకు సర్దు బాటు చేయాలని సూచిం చారు. ఎక్కడ కూడా యూరి యా స్టాక్ లేదనే అభద్రతా భా వం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయా లని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలి యజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించా రు. యూరియా అక్రమ రవా ణా జరగకుండా, వ్యవసాయే తర అవసరాలకు వినియో గిం చకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదే శిం చారు. పొరుగు రాష్ట్రాలకు ఆ నుకుని ఉన్న సరిహద్దు ప్రాంతా లలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ల ను నెలకొల్పి, యూరియా ఎరు వులు దారి మళ్ళకుండాచూ డాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విష యంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయం లో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరి యా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించా లని అన్నారు. ఈ వీడియో కా న్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని జిల్లా వ్యవసాయ అ ధికారి శ్రీధర్ స్వామి, జిల్లా స హకార శాఖ అధికారి మోహన్ సింగ్, మార్కెటింగ్ శాఖ అధికా రి, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో పంట నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందించి ఆదుకుంటాం:కలెక్టర్

ఎన్ఎచ్ఆర్సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కలెక్టర్ కి వినతి



**ఆసిఫాబాద్ (ప్రజాజ్యోతి) ఆగష్టు18**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్షాలతో పంట నష్టం జరిగిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎన్ఎచ్ఆర్సి జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వర్షాలు తగ్గుముఖం అయ్యాక జిల్లాలో నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత.



**బెజ్జూర్ ఆగష్టు 18(ప్రజా జ్యోతి):**

మండలంలోని చిన్న సిద్దాపూర్ గ్రామానికి చెందిన సెందే సావిత్రిబాయికి సీఎం సహాయ నిధిమంజూరయిన చెక్కును ఎమ్మెల్సీ దండేవిఠల్ ఆదేశాల మేరకు సోమవారంభర్తరాజుకు రూ.34వేల చెక్కును మండల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, గౌతూరి రమేష్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లా కు 20న జిల్లా ఇన్చార్జి మంత్రి రాక

ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగష్టు18

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాకు రానున్నారని సోమవారం అదనపు పి.ఎస్. టు మినిస్టర్ కాసుల నానిల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ ఉదయం 8.40 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి హాజరవుతారని సమాచారం. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**గణపతి మండపాల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చే యాలి**

**అధిక శబ్దం వచ్చే డీజే లకు అనుమతులు లేవు**

**వినాయక చవితి, నిమజ్జనం రోజు మండపనిర్వహణ జాగ్ర త్తలు పాటించాలి**

**నాణ్యమైన వస్తువులను మం డల నిర్మాణానికి విని యోగిం చాలి**

**గణపతి మండపనిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ క మిటీ సభ్యులు జిల్లా పోలీసు లతో సమన్వయ సమావేశం**

**గణపతి మండప నిర్వహణ కమిటీ సభ్యులు చేయవలసిన సూచనలతో కూడిన కరపత్ర ఆవిష్కరణ**

**సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 18, (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో ఆదిలాబాద్ జి ల్లా గణపతి నవరాత్రి ఉత్స వాలకు ప్రత్యేక స్థానం ఉన్నం దున, రానున్న గణపతి నవరా త్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తం గా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా గణపతి మండప నిర్వహ కమిటీ స భ్యులు, హిందూ ఉత్సవ స మితి సభ్యులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం సోమవారం ఉ దయం స్థానిక పట్టణంలోని తానిషా గార్డెన్ లో ఏర్పాటు చేశారు. మొదటగా వేద పండి తుల ఆధ్వర్యంలో గణపతి స్తో త్రాన్ని పటిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమన్వ య సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ము



ఖ్యఅతిథిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీలు సభ్యుల కు పలు సూచనలు చేశారు. స్వాతంత్రానికి ముందు బ్రిటీష్ కాలంలో బాలగంగాధర్ తిలక్ భారతీయులందరూ ఐక్య మ త్యంగా ఉండడానికి స్థాపించి న ఈ గణపతి విగ్రహాల ఏర్పా టు అనే పండుగ, ప్రశాంత వా తావరణంలో ప్రజలందరూ క లిసిమెలిసి నిర్వహించుకోవాల ని జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. పోలీ సు యంత్రాంగం పూర్తి సంసి ద్ధంగా ఉందని, మండప నిర్వా హణ కమిటీ సభ్యులను ఉద్దే శించి పలు సూచనలు చేశా రు. మండప నిర్వహణ కమిటీ సభ్యులకు ఆన్లైన్ లో రిజిస్ట్రేష న్ చేసుకుని వివరాలను నమో దు చేయాలని సూచించారు. తద్వారా ఏర్పాటు చేయవల సిన బందోబస్తు కేటాయించవ లసిన పోలీసు సిబ్బంది నిమర్ఞ నం ఏర్పాట్లకు, ప్రజలకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏ ర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తె లిపారు. గ్రామాలలో సాధ్యమై నంతవరకు ఒకే గణపతి మం డపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉ న్న భావాన్ని తెలియ జేయాల న్నారు. గతంలో ఏర్పాటు చేసి న గణపతి మండపాలకు మా త్రమే అనుమతులు ఉన్నాయ ని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ పట్టణం, జైనథ్, ఇ చ్చోడ, గుడిహత్నూర్ మండ లాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక క మిటీ సభ్యులు అదేవిధంగాఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎ స్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆ దిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, రూరల్ సీఐ కె ఫణిదర్, జైనథ్ సిఐ డి సాయినాథ్, ఇచ్చోడ సీఐ బం డారి రాజు, ఎస్సైలు సిబ్బంది, హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమా న్లు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారికి ఆదిలాబాద్ జిల్లా పోలీసుల సూచనలు

వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన % ద్వారా గణేష్ మండపం వివ రాలు నమోదు చేసుకోవాలి. అందువలన పోలీసు పెట్రోలిం గ్ భద్రత, పోలీసు పికెట్ డ్యూ టీలు వేయుటకు సులభంగా ఉంటుంది. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగ కుండా నివారించవచ్చు. గణ పతి మండపాల వద్ద జరిగే కా ర్యక్రమాలకు బాధ్యత వహి స్తూ ప్రతి ఒక్క గణపతి మండ ప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకర ణ పత్రాన్ని సమర్పించాలి. గ ణేశుని మండపాల వద్ద 24గం టలు కనీసం ముగ్గురు వాలం టీర్లు విగ్రహంతో పాటు ఉండా లి. జంతువులు, కోతులు లో నికి రాకుండా చూసుకోవాలి. గణేశుని మండపాల నిర్వాహ కులు తప్పనిసరిగా సిసి కెమె రాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలి. విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదు. వినా యక మండపం ఏర్పాటులో అన్ని మన్నిక వున్న వస్తువుల నే వాడాలి. ప్రజల తాకిడి, వ ర్షం పడితే నీళ్లు నిలవడం, గా లి వీచినపుడు ఇబ్బంది కలగ దం, కూలిపోకుండా చూడటం వంటి బాధ్యతను కమిటీ స భ్యులు చూసుకోవాలి. ఈ విష యంలో చాలా జాగ్రత్తగా ఉం డాలి. విద్యుత్ శాఖ నుండి పవర్ సప్లయ్, రక్షణకు సం బంధించిన సూచనలు తీసు కోవాలి.విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్ల ను, పరికరాలను వినియోగిం చాలి,



ప్రమాదము జరగకుం డా చూసుకోవాలి.మండపాల పైభాగంలో నీరు పడినా కింద కు జారిపోయే పట్టాలతో క ప్పాలి.ప్రజలకు ఇబ్బంది కలిగే విధముగా దారిలో మండపా లు ఏర్పాటు చేయరాదు. ప్రై వేట్ ల్యాండ్ అయినచో మం డపాలు ఏర్పాటు చేసే స్థలా నికి యజమాని పర్మిషన్ తీసు కోవాలి. రాత్రి 10 గంటల తరు వాత మైక్, సౌండ్ సిస్టమ్ ఉప యోగించి ప్రజలకు, ఇతరుల కు ఇబ్బందులు చేయకూడదు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడ దు. అలాగే జూదాన్ని నిర్వ హించరాదు. బలవంతపు చం దాలు తీసుకోరాదు.గణేశుని మండపాల వద్దకు మద్యం సే వించి రాకుండా కమిటీ నిర్వా హకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వ హించకూడదు. మండపాల వద్ద ఎలాంటి టపాసులు కా ల్చరాదు. పెద్ద పెద్ద శబ్దాలతో డిజెలు ఏర్పాటు చేయకూడ దు.అత్యవసరం అయితే డైల్ 100కు కాల్ చేయాలి. వినా యకుని ఉత్సవాలను అంద రూ భక్తిశ్రద్ధలతో సమైక్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలి. భక్తులు సందర్శించుకునే ట పుడు క్యూలైన్ విధానం సరిగ్గా వుండే విధంగా చూసుకోవాలి. వినాయక చవితి నిమజ్జనం రోజున రంగులు చల్లడానికి అ నుమతులు లేవు. ప్రతి గణ ప తి మండపం వద్ద అగ్ని ఆర్ప డానికి కావలసిన నీరు ఇసుక లాంటివి ఏర్పాటు చేయాలి. కంటికి ప్రమాదంగా ఉండేటు వంటి లైట్లకు డీజేల వద్ద ఉండే లైట్లకు అనుమతులు లేవని తెలిపారు. రంగురంగుల పేప ర్లను చల్లె పరికరాలకు, వాటికి అనుమతులు లేవని తెలిపా రు. గణపతి ఏర్పాటు పేరుతో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలా పాలు జరగకుండా ఉండాలి.



# సినిమా రంగం కూడా అన్ని రంగాల లాంటిదేనని, హెచ్చుతగ్గులు ఉంటాయి

## కొత్త కొత్త తరం, యువ రచయితలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## సినీ, టీవీ గేయ రచయిత, సినీ మాటల రచయిత మౌనశ్రీ మల్లిక్ తో " ప్రజజ్యోతి "

**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సినీ టీవీ గేయ రచయితనే కాదు సినీమాలకు మాటల రచయిత మౌనశ్రీ మల్లి క్. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన ఒక సామాన్య కుటుంబం నుంచి ఎన్నో అవార్డుల రచయితగా ఎదిగారు. దాదాపు 700 వరకు టెలివిజన్ సీరియల్ లకు పాటలు రాసి రికార్డు సృష్టించారు .రచయితగా సినిమాలకు, టీవీలకు పాటలతోపాటు మాటలు కూడా రాసి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. ఒక కార్యక్రమం సందర్భంగా మంచిర్యాల జిల్లాకు వచ్చిన సందర్భంగా " ప్రజా జ్యోతి" తో ఆయన మనసులోని మాటను పంచుకోవడంజరిగింది . ఎలా రచయితగా మారారు, భావితరాల యువ రచయితలకు ఆయన మాటల్లో చూపిన మార్గం వివరాలను తెలుసుకుందాం. సినీ, టీవీ గేయ రచయితగా మారడానికిగల కారణాలను అడగగా, తనకు చిన్నప్పటినుంఛి సినిమాల పట్ల అభిమానం ఉండేదని ముఖ్యంగా పాటల విషయంలో సినీ రచయితగా మారాలని ఒక లక్ష్యంగా పెట్టుకుని ఆ వైపుకు అడుగులు వేసి రచయితగా మారానని అన్నారు . పాటలు రాసే సమయంలో పదాల కూర్పు, మార్పుల విషయములో బావోద్యోగాలకు లోనయ్యి రాస్తారా లేక దర్శకులు, నిర్మాతలు వారి ఇష్ట ప్రకారం ఇచ్చే లైను ను అనుసరించి రాసి రాస్తారా అని అడగగా, అలాంటిదేమీ లేదని దర్శకుడు ఒక పాటను



అనుకున్నప్పుడు ఆ పాటకు సంబంధించిన స్విచ్ యేషన్ ప్రకారము సంగీత దర్శకులను పిలిచి వారితో ట్యూన్ లు చేయించి ఆ ట్యూన్ ప్రకారం పాటలు రాయమంటే ఆ ప్రకరామే పాట రాసి ఇస్తామన్నారు . ఇప్పటివరకు ఎన్ని పాటలు రాశారని అడగగా, టెలివిజన్ సీరియల్ లకు 700 వరకు పాటలు రాశానని కోయిలమ్మ, కృష్ణ తులసి ,ఎదలోయల్లో, ఇద్దరికి తెలుసు, కలిసుందాంరా, అనుపల్లవి లాంటి ఎన్నో సీరియల్లకు రాశానని ఇంకా రాస్తున్నానని, ఈటీవీలో రాత్రి 8 గంటలకు విజయవంతంగా ప్రసారమవుతున్న బొమ్మరిల్లు సీరియల్ కు 40 కి పైగా పాటలు రాసినట్లు తెలిపారు. టీవీ సీరియల్స్ కు ఇన్ని



పాటలు రాయడం ప్రపంచంలోనే రికార్డు అని, ఏ రచయిత కూడా ఇంతవరకు ఇన్ని పాటలు రాయలేదని అది అదృష్టంగ భావిస్తున్నట్లు తెలిపారు. 2010 లో నా మొదటి సినిమా చేతిలో చెయ్యేసి బావా తర్వాత త్రిల్లింగ్, గుడ్ మార్నింగ్, దేవినేని, తదితర సినిమాలకు 150 పైగా పాటలు రాసినట్లు తెలిపారు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతంలో విడుదల కాబోతున్న మై ఇండియా సినిమాలో కూడా మూడు పాటలు ఉన్నాయని ,ఇలా ఎంతోమంది నా చేత పాటలు రాయించుకుంటున్నట్లు తెలిపారు, తన స్వస్థలం తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట అని, సినీ రచయితగా మారిన తర్వాత హైదరాబాదులోనే ఉంటున్నట్లు తెలిపారు తీసుకున్న అవార్డులు వివరాల ప్రకారం , తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ కవి పురస్కారం, జాతీయ అవార్డు, అఖిల భారతీయ పరిషత్తు అవార్డు, తెలంగాణ సారస్వతిక పరిషత్ అవార్డు లాంటి చాలా అవార్డులు తీసుకున్నట్టు తెలిపారు. మీకు నచ్చిన సంగీత దర్శకులు ఎవరైనా ప్రశ్నించగా ఎంఎం కీరవాణి, ఇళయరాజ లని తెలిపారు . నచ్చిన నటులు నటీమణులు ఎవరంటే మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ లని హీరోయిన్ల విషయానికొస్తే పాత ,కొత్త మారు తుంటారు కాబట్టి చెప్పలేకపోతున్నానన్నారు. సినిమా పరిశ్రమకు వచ్చిన తర్వాత ఎదుర్కొన్న అనుభవాలు, కష్టాలపై అడుగగా , సినిమా రంగం కూడా అన్ని రంగాల లాంటిదేనని, హెచ్చుతగ్గులు ఉంటాయని ఒత్తిడి ఉంటుందని, వీటిని దాటుకుంటూ ఆత్మ స్థైర్యంతో ముందుకు వెళ్లడమేనని, ఈ సినిమా రంగంలో ప్రతిభ, ఆత్మస్థైర్యం ఉంటేనే నిలదొక్కుకొని భవిష్యత్తును నిలబెట్టుకోవచ్చుని, ఏ రంగంలో నైనా ప్రతిభ కంటే గొప్పది ఏమి లేదని ప్రతిభా, సంస్కారం రెండు రైలు పట్టాల లాంటివని అన్నారు. రాబోయే కొత్త కొత్త తరం, యువ రచయితలకు ఇచ్చే సలహా ఏమిటని అడగగా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బానిసలు కావద్దని, లక్ష్యాలు ఉండవచ్చు కానీ ఆ లక్ష్యానికి దగ్గరగా చేరుకోవడానికి కృషి చేయాలని, పెద్ద లక్ష్యాన్ని పట్టుకుంటే పెద్ద స్థాయికి వెళ్తారని దానికి తగిన సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలన్నారు. అంతేకాదు సినీ పరిశ్రమలో తన గురించి ఏదో అనుకుంటున్నారని, కుల,మత,ప్రాంతాల విషయాలను అస్సలు పట్టించుకోవద్దన్నారు . సినీ,టీవీ పరిశ్రమలో ఓటమికి అనేక కారణాలు చెప్పుకొని రచయితగా తాను ఇబ్బందులు పడుతూ కుటుంబాలను కూడా ఇబ్బందుల పాలు చేయవద్దని ఏదేమైనా ఓటమికి మనమే కారణమని, సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కోవాలన్నారు. సినీ పరిశ్రమలో తాను 15 సంవత్సరాలుగా టెలివిజన్ రంగంలో కొనసాగుతూ అనుభవం ఉన్న వ్యక్తిగా పాటలు రాస్తున్నానని, సామాజిక గీతాలు సినీ గీతాలు, భక్తి గీతాలు ఇలా వివిద రకాల పాటలు రాసు వెళ్తున్నానని కవిగా దిగంబరా, కవితా సంపుటాలు వచ్చాయని, సాహిత్యం లో కూడా తనకు 30 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకొచ్చారు .

# మహనీయుల ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేద్దాం...

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్375వ జయంతి

## భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

మహనీయుల ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేద్దామని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ని పురస్కరించుకొని కొమురం భీం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ గౌడ సంఘాల నాయకులు వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,





మొగలాయిల ఆగడాలను ఎదిరించిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు సౌకర్యాలు లేని రోజులలో సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బహుజనుల కొరకు పోరాటాలు చేశారని తెలిపారు. ఇలాంటి మహనీయుల ఆశయ సాధనకు మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి నాయకులు అజ్మీర శ్యామ్ నాయక్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు రమేష్ ప్రణయ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



నస్పూర్ 18, ఆగస్టు, ప్రజా జ్యోతి

బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం%జూశీ% సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ టీం కార్మికులు వర్షంలో తడవకుండా రెయిన్ కోట్లు:కమిషనర్

ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు18

భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన రెస్క్యూ టీం కార్మికులు వర్షంలో తడవకుండా ఉండడం కొరకని ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్ రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గజానంద్ మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు రెండు రోజుల వరకు ఆసిఫాబాద్ పట్టణంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఖాళీ చేసి సురక్షిత ఇండ్ల లోనికి వెళ్లాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు ప్రజలు రాకూడదని కోరారు. అత్యవసర పరిస్థితులలో కింద తెలిపిన నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్ 9666468821,9705780116,7386282002. అని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ తో పాటు , మేనేజర్, సర్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్,రెస్కు టీం సభ్యులు తదితరులున్నారు.



# నేడు ఫోటో గ్రాఫి సందర్భంగా .... ఛాయాచిత్రం ఆయనకు ప్రాణం .....

### మంచిర్యాల జిల్లాకి కేంద్రానికి చెందిన ఉమా యాడ్స్ నిర్వాహకుడు జక్కుల రాజు ఛాయాచిత్రాల చిత్రీకరణ తీరే వేరు

మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):









ఆయనకు కంటికి కనబడ్డ సంఘటనలను ,సామాజిక అంశాలను తన కెమెరాలు బంధించి ఫోటోగ్రఫీ కల ద్వారా అందరిని ఆకట్టుకు. ఎందరో మన్ననలన పొందుతున్నాడు . ఇప్పటికే పలువురు కలెక్టర్లు, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులచే ప్రశంసలు సన్మానాలు పొందుతున్నాడు. మంచిర్యాల జిల్లాలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా రాణిస్తూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సాధించాడు. 25 ఏళ్లకు పైగా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేస్తూ ఇప్పటివరకు సార్వత్రిక ఎన్నికల్లో ఆరు, ఏడు సార్లు ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫి చేసి పలువురు రెవెన్యూ ఉన్నత అధికారులతో జక్కుల రాజు అనేకమైన ప్రశంసాలు పొందాడు. అంకితభావంతో తన కెమెరాతో వైవిధ్యమైన ఫోటోలు బంధించి మంచిర్యాల మున్సిపాలిటీకి పోలి శాఖకు రెవెన్యూ డిపార్ట్మెంట్కు ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ చేస్తూ కొన్ని అద్భుతమైన డాక్యుమెంటేషన్ చేసి ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా గుర్తు పొందాడు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా కలెక్టర్ ఉట్నూరు, ఇన్చార్జి పీవో వరుణ్ రెడ్డి, రాజుని గాంధారి కిల డాక్యుమెంటేషన్ ఆల్బమ్ చూసి అంకితభావం చేసే అరుదైన ఫోటోగ్రఫీని డాక్యుమెంటేషన్ విధానం మెచ్చుకొని ఉమా యాడ్స్ రాజును ఘనంగా సత్కరించారు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కర్ణన్ చే 2017 లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లా ప్రతిభ ప్రశంస పత్రాన్ని స్వతంత్ర దినోత్సవం న అవార్డుగా ప్రధానం చేశారు . తెలంగాణ రాష్ట్ర అవతర శతాబ్ది ఉత్సవాలు 2023 ఉత్సవాలకు అద్భుతమైన డాక్యుమెంటేషన్ ఫోటోగ్రఫీ అందించినందుకు అడిషనల్ కలెక్టర్ రాహుల్ ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించడం జరిగింది. అలాగే పోలీస్ మీకోసం అనే డాక్యుమెంటేష ,ఛాయాచిత్రం ఆయనకు ప్రాణం. కంటికి కనబడ్డ సంఘటనలను సామాజిక అంశాలను తన కెమెరాలు బంధించి ఫోటోగ్రఫీ కల ద్వారా అందరిని ఆకట్టుకుంటాడు పోలీస్ మీకోసం అనే డాక్యుమెంటేషన్ చూసి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ .సురేష్ కుమార్ జక్కుల రాజుకు ప్రశంసల వర్షం కురిపించారు అలాగే మంచిర్యాల జిల్లాలో జరిగిన 2023 ,2024 సార్వత్రిక ఎలక్షన్లలో జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గంలో సుమారుగా 100 మంది వీడియో ఫోటోగ్రాఫర్లను ఏర్పాటు చేసి వారికి మంచి శిక్షణ ఇచ్చి ఎలక్షన్ విజయవంతం చేసినందుకు మంచిర్యాల ఆర్డీవో . వడాల రాములు జక్కుల రాజును ప్రశంస పత్రాలు ఇచ్చి సత్కరించడం జరిగింది. సమ్మక్క సారలక్క జాతర వజ్రో ఉత్సవాల పై కూడా డాక్యుమెంటేషన్ చేసి గుర్తింపు పొంది రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ కాంపిటేషన్ లో పాల్గొని రెండో బహుమతి సొంతం చేసుకున్నాడు. అలాగే జిల్లాస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పలుమార్లు ఎన్నో అవార్డులు సాధించాడు. అందరితో కళవిడిగా స్నేహపూర్వక ఉండే జక్కుల రాజు ఫోటోగ్రఫీలో రారాజుగా నిలుస్తున్న రాజు మరెన్నో ఉత్తమ డాక్యుమెంటేషన్ రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ గుర్తింపు పొందేలా నిరంతర శ్రామికునిలా ప్రతినిత్యం ఫోటోగ్రఫీనీ ప్రేమిస్తూ ఆరాధిస్తూ ఉమా యాడ్స్ స్టూడియో జక్కుల రాజు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.



# యూరియా రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

తెలంగాణా రాష్ట్రానికి కేటాయించిన యూరియా ఇప్పటికీ పూర్తిగా అందలేదని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు . సోమవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లురవి, రేణుక చౌదరి, చామల కిరణ్, అనిల్ యాదవ్ ల తో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కూడా సోమవారం కేంద్రమంత్రి జేపీ నడ్డాను న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన యూరియా సంక్షోభాన్ని స్పష్టంగా వివరించారు. యూరియా ను తెలంగాణా రాష్ట్ర రైతులకు అందరికి పూర్తి స్థాయిలో అందేల్ చూడాలని గట్టిగా డిమాండ్ చేశారు .తెలంగాణకు కేటాయించిన యూరియాను త్వరితగతిన రాష్ట్రానికి పంపాలని కేంద్రమంత్రిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శప్రాయం.

మందమర్రి,ఆగష్టు 18(ప్రజాజ్యోతి):

మండలంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడారు. బిసి కార్పొరేషన్ చైర్మన్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలను జరుపుతున్నారని అన్నారు. 16వ శతాబ్దంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ కోటను పాలించిన తొలి బహుజన మహా రాజు అని అన్నారు. రాజ్యాధికారం కోసం సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజులలో రాజ్యాధికారం కోసం పోరు చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. కేవలం 12 మంది సభ్యులతో ప్రారంభించి 12,000 మంది సైనిక బలగాలను తయారుచేసిన నాయకుడు సర్వాయి పాపన్న అని అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడని అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కనకయ్య గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మద్ది వేణుగోపాల్ గౌడ్, పోతునూరి ప్రభాకర్, బండి శంకర్, కత్తి నరసయ్య, నోముల వెంకన్న, దూలం రవి, వడ్లకొండ రంజిత్, నోముల పోచయ్య, పంజర శ్రీనివాస్, గుడిసెల శంకరయ్య, పంజల రాజయ్య, శ్రీనివాస్, జగదీష్, రాజ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

## విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి, నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,

మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

వినాయక చవితి ఈ నెల 27న బుధవారం న పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ %ట్రాజుం://జూశీశ్రీఱఎవజూశీఱుశ్రీ.ంజూశీశ్రీఱఎవ.ఇశీఙ.ఱఅ/ఱఅవఇఞ.ట్రఎ% ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యుల, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలోని పట్టణాలలో, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ లో వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని , పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని, మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు వెంటనే ఏర్పాటు చేయాలి.

నీరటి రామ్ ప్రసాద్ పటేల్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి మంచిర్యాల జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు వైరల్ ఫివర్స్ వచ్చే అవకాశం ఉందని, వెంటనే సంక్షేమ వసతిగృహాల అన్నింటిలో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్)" ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమస్య ఎక్కువ



కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని, అదే విధంగా వార్డెన్లు కూడా వర్షాలు పడి విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే వారు మాత్రం చాలా వరకు వల్ల ఇండ్లలోనే ఉంటున్నారని, ఈ విషయంపై కూడా అధికారులు దృష్టి పెట్టి వార్డెన్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు . వర్షాల కారణం చేత చలి తీవ్రత కూడా ఎక్కువ ఉన్న కారణం వల్ల వెంటనే వాటర్ హీటర్స్ కూడా అన్ని వసతిగృహాలలో ఏర్పాటు చేయాలని, అదే విధంగా అన్ని మౌళిక వసతులు కూడా కల్పించి త్రాగునీరు, శానిటేషన్, ప్రాపర్ డ్రైనేజీ మీద దృష్టి పెట్టి ఎలాంటి సమస్యలు రాకుండా సమీక్ష చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# ఉపరితల గని పై సమీక్ష సమావేశం.

మందమర్రి , ఆగష్టు 18(ప్రజాజ్యోతి):

ఏరియాలోని కేకే 2 ఉపరితల గని పై సోమవారం ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.విజయ ప్రసాద్, కమిటీ సభ్యులైన బాలాజీ భగవతి, ఆర్.కే ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, కె. కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ల ఉద్యోగాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఉపరితల గనిలు, భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సంస్థ అధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక వ్యవహారాల పై చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కుంటున్న పోటీ, లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనుల పై అధికారులు వివరించారు. సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. రమేష్, ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, కేకే ఓ.సి.పి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, శ్రీధర్ గౌడ్, సంక్షేమ అధికారి సందీప్ ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# శివకేశ వ ఆలయంలో అఖండ భజన.. (ఏ క్కహం )



**వాంకిడి,ఆగస్టు 18(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని శివ కేశవ ఆలయంలో శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా గాండ్ల కులస్తులచే అఖండ భజన కార్యక్రమం చేపట్టారు, ఈ అఖండ భజన నిరంతరముగా 24 గంటల వరకు కొనసాగుతుంది, హరిహరుల నామ కీర్తనలతో భజన కొనసాగుతుంది, ఈ భజన కార్యక్రమంలో గాండ్ల కులస్తులు బండే నాందేవ్, బండే సదాశివ్, ఇ టన్కర్ యాదవ్, బావు నే బాపూరావు, ఇ టన్ కార్ తుకారం, సాతోనే గోవింద్,, కమంకర్ గణపతి, బావునే సురేష్,,, ఇటంకర్ గణపతి, విభూతి శివశంకర్, లోఖండే రాజేందేర్, బండే సదశివ్, బుట్లే యాదవ్, తదితరులు. పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న టిఎల్ఎం మేళ



**దండేపల్లి, ప్రజాజ్యోతి:**

దండేపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి టి.ఎల్.ఎమ్ మేళ ఆకట్టుకుంది మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు ఒకరు చొప్పున టిఎల్ఎం తీసుకొచ్చి ప్రదర్శించారు.గణితం సైన్స్ సాంఘిక శాస్త్రం తదితర అంశాలకు సంబంధించిన టిఎల్ఎం సామాగ్రి చార్ట్స్ ఇతర బోధన సామాగ్రిని తీసుకువచ్చి ప్రదర్శించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం ఈ ఓ చిన్నయ్య మాట్లాడుతూ టిఎల్ఎం సామాగ్రి ఉపయో గించడం వల్ల విద్యార్థులు తేలికగా నేర్చుకుంటారని దీనివల్ల వీరిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.. కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్లాను ఉపాధ్యాయులు సుదర్శన్,రాజు,చిన్న,నరసయి పాల్గొన్నారు.

## రోడ్డు పైనే చెత్తా చెదారం. . . పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

**తాండూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి**

తాండూరు మండల కేంద్రంలోని ఐబి చౌరస్తా లోని హైవే రోడ్ బ్రిడ్జి కింద, ఐబీ నుండి రేపల్లెవాడ వైపు వెళ్లే సర్వీసు రోడ్డుపై చెత్తాచెదారం వేస్తున్న పలు షాపుల యజమానులు,పండ్ల దుకాణల యజమానులు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయాల్సిన కాలి డబ్బాలు, కవర్లు,పెపర్లు ఇలా ఇష్టం వచ్చినట్లు హైవే రోడ్డుపై వేయడంతో వర్షాలకు తడిసి దుర్వాసన వస్తుందని అటుగా వెళ్లే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..



# భారీ వర్షాల తో నీటిమయమైన హమాలివాడ, టు టౌన్ ప్రాంతాలు

## పర్యటించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు





**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

నిన్నా ఈరోజు కురిసిన భారీ వర్షాల తో మంచిర్యాల లోని హమాలివాడ, టు టౌన్ ప్రాంతాలు నీటిమయమయ్యాయి . టిమయమైన హమాలివాడ, టు టౌన్ ప్రాంతాల్లో సోమవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రటించారు . అక్కడి వారికీ ధైర్యం చెప్పారు . ఇండ్లలోకి నీరు చేరి, విషసర్పాలు చేరడంతో భయ బ్రాంతులకు గురి అయి ఇబ్బంది పడ్తున్న ప్రజలను కలిసి అక్కడి ప్రమాదకర పరిస్థితులను తెలుసుకుని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడారు. ఈ సంధత్భంగా ఆయన మాట్లడుతూ, డ్రైనేజీలు నిండి రోడ్లు వాగులను తలపిస్తున్న పరిస్థితి టు టౌన్ ప్రాంతంలో ఏర్పడిందని, తక్షణమే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, ఇండ్లలోకి చేరిన నీరు తీసివేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుని, డ్రైనేజీ ల్లో ఉన్న చెత్త తక్షణమే తొలగించి నీరు రోడ్లపైకి ఇండ్లలోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వరద తగ్గగానే వైరల్ పివర్స్ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు స్ప్రే కుడా చేయాలని కోరడం జరిగిందన్నారు .భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన బిఆరెస్ శ్రేణులు , పట్టణ యువత ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని అయన పిలుపు నిచ్చారు . ఈ పర్యటన కార్యక్రమంలో మంచిర్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, బిఆరెస్ సీనియర్ నాయకులు గోగుల రవిందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు శ్రీపతి శ్రీనివాస్, అంకం నరేష్,తోట తిరుపతి, శ్రీరాముల మల్లేష్,నాయకులు కర్రు శంకర్,జెట్టి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్ష ప్రభావం వలన నీట మునిగిన పంట చేనులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని సుష్మ

## రైతులకు పలు సూచనలు



**తాండూర్ అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

తాండూర్ మండలంలోని అధిక వర్షాల ప్రభావం వలన వరి మరియు పత్తి పంటలు తాండూర్ మండలంలోని తాండూర్, రేచిని, చౌటపల్లి కూచిందిన పంట చేనులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని సుష్మ మాట్లాడుతూ పత్తి పంటలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో కాలువలు తీసుకోమని చెప్పడం రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది . వేరుకుల్లు తెగులు రాకుండా కాపరాక్సి క్లోరైడ్ 3 గ్రాముల మందును 1 లీటరు నీటిలో కలిపి మొదల్ల చుట్టు పోయాలి.13-0-45 మల్టీ- కె నీటిలో కరిగే ఫర్టిలైజర్ 5 -10 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. అదేవిధంగా అంతర కృషి చేయాలి. ఈ సందరక్షణ లో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు యూ. శంకర్, మ్. వెంకటేష్,%ఎ. ఎ%. ధనలక్ష్మి, జరిగింది.

## మా ఊరికి వెళ్లే దారి సరి చేయాలంటూ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష

తాండూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి
సింగరేణి చెక్ పోస్ట్ నుండి నుండి నర్సాపూర్ గ్రామ పంచాయితీ లోని గ్రామాలకు వెళ్ళే భీమన్న వాగు వద్ద బ్రిడ్జి మరియు లచ్చుగూడ వద్ద రోడ్ డ్యాం నిర్మించాలని కోరుతూ నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసులు ఆదివాసి నాయకులు తాండూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారుఈ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నతుడుం దెబ్బ తాండూర్ మండల అధ్యక్షులు కుర్సెంగ బాబూరావు, సోయం సురేష్, నైతం సోము, ఏల్మల శ్రీను, సోయం పర్వత్ రావు,తుమ్రం జంగు, కుర్సెంగ లచ్చు, తొడసం జోగు, సోయాం మోతీరం, తదితరులు పాల్గొన్నారు. .




## సింగరేణి సేవలో మూడు శాతాబ్దాలు

**జైపూర్, ఆగస్టు 18: (ప్రజా జ్యోతి)**

సింగరేణి కాలరీస్ కంపెనీలో 39 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన డైరెక్టర్ శ్రీ డి. సత్యనారాయణరావు ఈ నెల 31న పదవీ విరమణకు సిద్ధమవుతుండగా, ఆయన సేవలను గుర్తించి ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఎస్టిపిపి పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి, జిఎం శ్రీ కే. శ్రీనివాసులు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ %-% 1986లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా సింగరేణి సేవలో చేరిన సత్యనారాయణరావు, క్రమంగా అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ మైన్స్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించి డైరెక్టర్ హోదాకు ఎదిగారని అన్నారు. మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల నిర్వహణలోనూ ఆయన విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు.తదుపరి ఈడి చిరంజీవి మాట్లాడుతూ %-% వారి నాయకత్వంలో 2%ఇ%600 మెగావాట్ల ఎస్టిపిపి అత్యాధునిక పేర్కొన్నారు. ఫ్లై యాష్ వినియోగం జాతీయ అవార్డులు అందుకుందని వివరించారు.

# ఘనంగా బహుజన పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు



**కాసిపేట ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలంలోని కొండాపూర్ చౌరస్తాలో మండల గౌడ సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జన్మదినోత్సవ కార్యక్రమం సోమవారం మోకు దెబ్బ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోకు దెబ్బ మండల నాయకులు సభ్యులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల సలహాదారు పల్లె మల్లయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న 350 సంవత్సరాలకు పూర్వమే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో బహుజన రాజ్యాన్ని స్థాపించిన యోధుడని కొనియాడారు. 30 సంవత్సరాలు తెలంగాణను పరిపాలించి బహుజన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయులన్నారు.

**మండలంలో బీసీ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి.**

బహుజన పోరాటయోధుడు సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులంతా బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేయాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును తెలంగాణలో 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు వచ్చే ఎన్నికల్లో తమ ఓటు తాము వేసుకుని బహుజన రాజ్య స్థాపన కోసం ఉద్యమిస్తు న్నారన్నారనీ.తెలంగాణలో బీసీ ఉద్యమం ఊపందుకున్న నేపథ్యంలో కాసిపేట మండలంలో కూడా బీసీ ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాలను కో రారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం సలహాదారులు నేరెల్లి బుగ్గయ్యగౌడ్, కోడూరు గురువయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోడేటి రాజా గౌడ్, సంయుక్త కార్యదర్శి , పడాల మల్లేష్ గౌడ్, నేరెళ్ల నరసింగం గౌడ్, మండల యూత్ కమిటీ అధ్యక్షులు కోయాడ అంజన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, సంయుక్త కార్యదర్శి , కోశాధికారి బుర్ర ప్రకాష్ గౌడ్, కాసిపేట, ధర్మారావుపేట మల్కపల్లి, కొండాపూర్ లతో పాటు గౌడ సంఘ పాల్గొన్నారు.

# 31న జరిగే బీసీ యుద్ధబేరిని విజయవంతం చేయాలి



**జన్నారం,ఆగస్టు18(ప్రజాజ్యోతి)**

ఈనెల 31న హైదరాబాద్ లో జరిగే బీసీ యుద్ధభేరికి పెద్ద ఎత్తున వచ్చి యుద్ధభేరీ ని విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకుడు కోడూరు చంద్రయ్య కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా సీనియర్ నాయకులు ఆర్ కృష్ణయ్య బీసీ ఉద్యమ పోరాటాలు చేస్తున్నారన్నారు.ఈ యుద్ధభేరితో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను ఒప్పించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య, పాల్గొన్నారు.

# మా భూమి విషయంలో మాకు ప్రాణహాని ఉంది...

**- ఆరోపణలు చేస్తే అబద్దాలు నిజాలు కావు**

**బాధిత మహిళ జనప అల్లిక**



**కాసిపేట, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామ పంచాయతీ శివారులో గల సర్వే నెంబర్ 213 లో గల రెండు ఎకరాల మా భూమికి సంబంధించి మాకు ప్రాణహాని ఉందని జనప అల్లిక అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట ప్రెస్ క్లబ్ భవనంలో బాధిత మహిళ జనప అల్లిక, ఆమె కుటుంబ సభ్యులు, స్థానిక గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనప అల్లిక మాట్లాడుతూ మా భూమికి సంబంధం లేని మల్లమ్మ అనే మహిళా మాపై చేసిన ఆరోపణలు అవాస్తవమని, మా భూమికి సంబంధం లేని వారికి స్థానిక నాయకులు కుర్మ నర్సయ్య, లంక లక్ష్మణ్ ప్రొద్భలంతో మా భూమి పైకి దాడులు చేస్తున్నారన్నారు. భూమి గొడవకు సంబంధం లేని మా గ్రామ పెద్ద మనుషులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్, స్థానికులు రత్నం లక్ష్మణ్, గోమాస సుధాకర్, కవితలపై కావాలని వారిపై తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. అబద్ధాల ఆరోపణలు చేస్తే అబద్దాలు నిజాలు కావన్నారు. పూర్తిగా ఆ భూమి మాకు సంబంధించిందని, పత్రాలు, మోక మేమే ఉన్నామన్నారు. డబ్బుల కోసం మల్లమ్మ అనే మహిళను వాడుకొని భూమయ్య అనే వ్యక్తి భూమిని ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. మమ్మల్ని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని, మాకు ప్రాణ హాని ఉందన్నారు. న్యాయంగా మాకు అన్ని ఉన్నా భయందోళన సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసి నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలి

**బీసీ రాజ్యాధికార సభను విజయవంతం చేయాలి**

**మంచిర్యాల బీసీ పొలిటికల్ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు**



**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

బీసీల నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం సాధించటం కోసం కంకణం కట్టుకొని బయలు వెళ్లిన బిసి నాయకత్వాన్ని ప్రజలు ఆదరించాలని, బీసీ రాజ్యాధికార సభను విజయవంతం చేయాలని, మంచిర్యాల బీసీ పొలిటికల్ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు పిలుపు నిచ్చారు. మంచిర్యాల జిల్లా లో ఆగస్టు 20 న లయన్స్ క్లబ్, 100 ఫీట్స్ రోడ్, చున్నాముబట్టి లో జరుగు బీసీ రాజ్యాధికార సభను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు సోమవారం పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాల పైన,గలమెత్తుతున్న బీసీల నాయకుడు తీన్మార్ మల్లన్న ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతాడని, అదేవిధంగా బీసీ పొలిటికల్ చేసి రాష్ట్ర చైర్మన్ సుధ గాని హరిశంకర్ గౌడ్, వస్తున్నారని హాజరు అవుతారని తెలిపారు .గత 70 సంవత్సరాలు అయినా మన బీసీలను అడుగడుగునా అణగా తొక్కుతున్న అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారాన్ని స్థాపించడం కోసం, మంచిర్యాల జిల్లా వేదికగా కీలక నిర్ణయం తీసుకోవడానికి బీసీ పొలిటికల్ జేఏసీ నిర్ణయించిందని, విద్యార్థులు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

# “ఓటు చోరీ” కాదు , ఇప్పుడు బీజేపీ “యూరియా చోరీ” చేస్తున్నది

**మేము పోరాటం ఆపము, రైతులకు న్యాయం కోసం చివరి వరకు పోరాడతాము**

**పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ**

**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

“ఓటు చోరీ” కాదని , ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం “యూరియా చోరీ” చేస్తున్నదని, బీజేపీ కి తెలంగాణ రైతాంగం పట్ల ప్రేమ లేదని, యూరియా కొరత పాపం బీజేపీదే అని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ అన్నారు.తెలంగాణా రైతుల కోసం సరిపడాయూరియా ఇచ్చె వరకు తెలంగాణా ఎంపి లము మేము పోరాటం ఆపమని, రైతులకు న్యాయం కోసం చివరి వరకు పోరాడతామని, బిజెపికి తెలంగాణలో 8 మంది ఎంపీలు ఉన్నా కూడా రైతుల కోసం ఒక్క మాట కూడా ఆ ఎంపీలు మాట్లాడలేదని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు. తెలంగాణ రైతులకు కావలసిన యూరియా కేటాయింపులు మళ్ళించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నారని, తెలంగాణ రైతుల్ని కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తు డిల్లీ లో పార్లమెంట్ ఆవరణలో తోటి తెలంగాణా ఎంపి లతో కలసి సోమవారం ఫ్లెక్సీలతో నిరసనకు దిగారు. ఈ సంద ర్భంగా ఎం పి వంశీకృష్ణ మాట్లడుతూ, రైతుల కోసం మేము పార్లమెంట్‌లో “ అడ్జొర్మెంట్ మోషన్ “ పెట్టామని, దీన్ని అనుమతించలేదని , అయినా ఎంపి లుగా మేము పోరాటం ఆపమని రైతుల న్యాయం కోసం చివరి వరకు పోరాడతామన్నారు. తెలంగాణలో యూరియా కొరత వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులపై కాంగ్రెస్ ఎంపీలు న్యూ ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి రైతుల గోడును బలంగా వినిపించారు. యూరియా విషయంలో తెలంగాణ రైతులకు ద్రోహం జరుగుతున్నదని, కేంద్రం కేటాయించిన 9.8 ఎల్ఎంటి యూరియాలో, జూలై వరకు తెలంగాణకు కేవలం 4.5 ఎల్ఎంటి మాత్రమే సరఫరా అయిందని ఎంపి తెలిపారు . అన్నదాతలు ఎరువుల కోసం పొడవైన క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి దాపురించినదని ,బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో సంచి 4 వందలకు అమ్ముతున్న దుస్థితన్నారు .? తెలంగాణ రైతుల హక్కుల కోసం పార్లమెంట్‌లో పోరాడుతూనే ఉంటామని, అన్నదాతల కష్టాలకు న్యాయం జరగాలని అన్నారు .గత మూడు నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల , మేము ఎంపీలము నిరంతరం ఒత్తిడి తెచ్చినా యూరియా సమస్య ఇంకా అలాగే ఉందని అన్నారు.రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ (ఆర్ఎఫ్‌సిఎల్) గురించి మాట్లాడు తూ, మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తాను ఎంపీగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ తో మాట్లాడి 10 వేల కోట్ల రుణమాఫీ చేయించి ఫ్యాక్టరీ మళ్లీ స్టార్ట్ అయ్యేలా చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మేక్ ఇన్ ఇండియా పేరుతో ఫ్యాక్టరీ పూర్తిగా మిస్ మేనేజ్‌మెంట్‌కి గురైందని, 12 లక్షల టన్నుల ప్రొడక్షన్ చేయాల్సిన చోట 9 లక్షల టన్నులే వస్తున్నాయిని , ఫ్యాక్టరీ 30 శాతం బంద్ అవ్వడం, చైనా %-% ఉక్రెయిన్ నుంచి యూరియా రాకపోవడం కేంద్ర వైఫల్యమని అన్నారు . రామగుండం ఫ్యాక్టరీకి సంబం ధించిన మేనేజ్‌మెంట్ నోయిడా నుంచి జరపడం తగదని, అదే ప్లాంట్ దగ్గరే ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు సరిపడా యూరియా కేటాయించకపోవడం అన్నదా తలపై పెద్ద ద్రోహం చేనట్లే అన్నారు .



# కాసేపైనా దేవుని నామస్మృలతో భజన చేద్దాం మనసు నిర్మల మౌతుంది

**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు18**

వినేకొద్ది వినాలని, పాడే కొద్దీ పాడాలని, అయ్యో కాసేపు ఉంటే బాగుండు కదా అనిపించే రమనియమే భజన కీర్తనలను నేరుగా చెవుల్లోకి వినికిడి వచ్చిన చూసిన అదృష్టమని చెప్పాలి.ఆ కళ మన బాపు వద్దలనే ఆగిపోవాలా.. మనవద్దకు ఎందుకు అది అతకడం లేదంటే ఎవరి వద్ద సమాధానాలు దొరకవు.వినడానికి పాలు తాగే పసి బాలుడైన ఏడుపు ఆపేసి మరి వింటాడు అంతగా అందులో మాధుర్యాన్ని నింపిన అర్థాలు ఉంటాయి. మనసుకు తాకే పాటలు ఉంటాయి. ఒక్కటిగా కనిపించిన దైవ సన్నివేశం ఉంటుంది. ఒక్కసారైనా అందులో కూర్చుంటే జన్మ ధన్యమై పోదా.. భగవంతుడు మురిసిపోడా.. ఆనాటి మనుషులతోనే అంతరించి పోతున్న కళలు,సాంప్రదాయలు ముడిపడి ఉన్నాయని ఒకంతకు మనసేన్తో బాధేస్తుంది.ఈకాలపు కుర్ర కారుల్లో ఆ ఎనకటి సాంప్రదాయం బతికి ఉంటుందని అసాధ్యమని అంటున్నారు. ఎనకటి సాంప్రదాయం అనుసరించే పెద్దలు. వారికి ఈకాలపు రోజుల మొబైళ్లు,కంప్యూటర్లు తెలువవు కోపతాపాలు,రాగద్వేశాలు ఉండవు.. కష్టపడి పనిచేశమా సాయంత్రానికి కాసేపైనా దేవుని సన్నిధిలో నలుగురిలో కుర్చీని తాళాలు వాయించి,పాటలు పాడుతూ దేవుని నామస్మృలతో గడపాలన్నదే ఎనకటి పెద్దల కళకలయికలు.వారిలో అనేక కళాకారులు దాగి ఉంటారు. చక్కటి గొంతులో ఒకరు పాట పాడిన అనంతరం పదిమంది రాగం అందిస్తారు. పాటకు తగ్గ మ్యూజిక్ ని మరొకరు డోలికిను వాయిస్తాడు. దీనికి తోడు క్యాసోని మరొకరు పాడే పాటను రాగాన్ని అందులో వాయించే మరొకరు ఉంటారు. ఇలా ఐక్యమతంగా కలసికట్టుగా ఒకరికొకరు చేయి రాగం పాటను అందిస్తూ దేవనా దేవతల పాటలతో శోధించి నేర్చుకుని తమను తాము చదువుకుని పాడతారు.పది ఇరవై మంది భక్తులు చేసేదే భజన.వారందరూ డిగ్రీలు,ఫిజిలు, ఇంటర్లు, పదోతరగతిలు చేయలేదు వారందరూ అప్పట్లో నాలుగు లేదా ఐదో తరగతులు చదివిన వారే.వారి ముందు పైస్థాయి చదివిన కుమారులు,ఎవరైనా వారిలా సాంప్రదాయాలను పాటించలేరు. చదివింది కొంతైనా..వారినుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుంది. దేవుడ్ని కీర్తించడానికి భజనలు నిర్దేశించబడ్డాయి.కాయ కష్టం చేసేవాళ్ళకి, ఇంకా ఇతర లౌకిక విషయాలలో బిజీగా ఉండేవాళ్ళకి రోజులో కొంతసేపైన దైవ సన్నిధ్యంలో కాసేపు దైవ నామస్మృలతో గడపడానికి భజనలు ఉపకరిస్తాయి. కలియుగంలో నామ జపమే శ్రేష్టమని విజ్ఞుల అభిప్రాయం. ఈ నామ జపాన్ని పలువురు చేయడానికి వీలుగా భజన సంప్రదాయం ఏర్పడింది.దైవ భజనలు వలన ఎలాంటి బాధలో ఉన్న మనసు నిర్మల మౌతుంది. దైవం పై



విశ్వాసం ఏర్పడి దైవానికి దగ్గరగా ఉన్నామన్న భావనను మనుషులకు భజన కల్పిస్తుందని భక్తులు చెబుతున్నారు. సామూహికంగా చేసే భజనల వల్ల మనుషుల్లో భక్తి భావం ఏర్పడి సంఘంలో ఐక్యమత్యం పెరుగుతుంది. చక్కటి సాంప్రదాయం గుర్తుకు తెస్తుంది.ఇలాంటి సాంప్రదాయలను నేటి సమాజంలో తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అనిపిస్తుంది.

# డైరెక్టర్ (ఈ ఎం) డి. సత్యనారాయణ రావు సింగరేణి సంస్థకు చేసిన సేవలు అమోఘము

## సింగరేణి ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్న డైరెక్టర్ కు ఘన సన్మానం



**మంచిర్యాల, 18, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి డైరెక్టర్ (ఈ %డ% ఎం) గా డి. సత్యనారాయణ రావు సింగరేణి సంస్థకు చేసిన సేవలు అమోఘమని, ఆయన కృషి, పట్టుదల అనిర్వచనియమని వక్తలు కొనియాడా రు. సింగరేణిలో 39 సంవత్సరాల సుదీర్ఘ సర్వీస్ ను వివిధ ఏరియాలలో, వివిధ హెూదాలలో విధులు నిర్వర్తించి ఈ నెల 31 న పదవీ విరమణ పొందుతున్న డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు ను సోమవారం ఎస్టిపిపి అధికారులు, ఉద్యోగులు ఎస్టిపిపి లోని పరిపాలనా భవనం కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సన్మానిం చారు. ముందుగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు డైరెక్టర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటో, మొక్కను బహుక రించారు. ఈ సందర్భంగా జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆయనతో కలసి పనిచేసిన అనుభవాలనను గుర్తు చేసుకుని సింగరేణి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. 1986 లో సంస్థలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ (ఈ అండ్ ఎం ) గా తన కెరీర్‌ను ప్రారంభించి, అండర్‌గ్రౌండ్ మైన్స్, ఓపెన్ కాస్ట్ టెక్నాలజీస్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారని, క్రమక్రమంగా కార్పొరేట్ లో జి.ఎం (ఈ అండ్ ఎం) అండర్‌గ్రౌండ్ మైన్స్ గా నియమిపబడి అత్యంత ప్రతిభను కనబరిచి, అనతి కాలం లోనే అనగా లో మరో ఉన్నతమైన డైరెక్టర్ (ఎలక్ట్రికల్ %డ% మెకానికల్) పదవిని అలంకరించారని, ఈ హెూదాలో, సింగరేణి అంతటా ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ కు సంబంధించిన అన్ని కార్యకలాపాలనుపర్యవేక్షించే బాధ్యతను వహించిమెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్ట్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ,సంస్థకు చేసిన సేవలు మరువలేనివని, శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో హాయిగా ఉండాలని కోరారు. అనంతరం ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ, వీరి కాలంలో 2 %ఇ% 600 ఎం.డబ్లు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు సరికొత్త సాంకేతికతతో అభివృద్ధి పదంలో నడుస్తున్నదని అన్నారు. వీరి నాయకత్వంలో, ఫ్లై యాష్ వినియోగం, నీటి సామర్థ్యం, ఇంధన సామర్థ్యం, పర్యావరణ శ్రేష్ఠతలో సాధించిన విజయాలకుగాను మన సింగరేణి, విద్యుత్ రంగంలో 55 అవార్డులను అందుకుందని, సింగరేణికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎ సందర్భంగా బిసి, ఎస్సి, ఎస్టి అసోసియేషన్ నాయకులు కూడా డైరెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి,, జిఎం ఎస్టిపిపి కే శ్రీనివాసులు , సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీ సముద్రాల శ్రీనివాస్ , ఎం. ప్రభాకర రావు డీజీఎం(ఐఈడి), ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజిఎం(ఈ%డ% ఎం) మదన్మోహన్, ఏజిఎం (సోలార్) ఎస్ శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు , సింగరేణి ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ పంతుల, ఎస్టిపిపి ఎస్సి లైజన్ ఆఫీసర్ కె వెంకటయ్య, డీజీఎం (వాటర్ సిస్టం) జనగామ శ్రీనివాస్ , పులి సురేష్ , బిసి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కేవీ శ్రీనివాస రావు, పిఈఎస్ ప్లాంట్ హెడ్ సత్యనారాయణ , బీహెచ్ఈఎల్ హెడ్ మధుకిరణ్, ఇతర సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘం స్థలం పై కబ్జా

## తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన 300 మహిళ సభ్యులు

## ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపణ

**జైపూర్, ఆగస్టు 18: (ప్రజా జ్యోతి)**

జైపూర్ మండల కేంద్రంలోని గ్రామ సంఘం స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సుమారు 300 మంది స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులు తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీత, ప్రధాన కార్యదర్శి టి. జోష్ణ, కోశాధికారి దీపిక, సభ్యులు శకుంతల, రఫియా, పద్మ, సత్యవతి, భాగ్య, సింధు, తార, లావణ్య తదితరులు మాట్లాడుతు గతంలో మహిళల సమావేశాల కోసం అప్పటి ఎమ్మెల్యే ఆదేశాలతో తహసీల్దార్ గ్రామ సంఘానికి స్థలం కేటాయించారని, కానీ ఇప్పుడు స్థానికేతరులు దానిని ఆక్రమించి అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.అదేవిధంగా, సర్వే నంబర్ 152లో లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలను కొంతమంది నేతలు, వ్యక్తులు 10 గుంటల చొప్పున ఆక్రమించి బంధువులకు విక్రయించారని వారు వాపోయారు. తహసీల్దార్ ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తూ, మహిళల వినతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఇల్లు నిర్మించకపోతే భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానిదే అని గుర్తుచేస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా జైపూర్ గ్రామ సంఘ స్థలంలోనే మహిళా ఇందిరా భవన్ నిర్మాణం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావాలని మహిళా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

